క్లుప్తంగా

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

సూర్యాపేటటౌన్ : రాష్ట్రంలో గత ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్‌వర్మ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కళాశాలల బంద్‌తో పేద విద్యార్థులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ఫీజులను విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

సీతారామచంద్రస్వామి పల్లకీ సేవ



ఫణిగిరిలో సీతారామచంద్రస్వామిని పల్లకీలో ఊరేగిస్తున్న భక్తులు

నాగారం : విజయదశమి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ప్రజలు తమ గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఆదివారం రాత్రి శ్రీ సీతారామచంద్రస్వామి పల్లకీ సేవను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతామూర్తులను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం స్వామివారికి దూప, దీప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, అర్చకులు కూరేశం సంతోష్‌కుమార్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నివాళి



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు తాటిపాముల సోమయ్య అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో సోమవారం అతడి మృతదేహానికి యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్, దిర్శనపు కృష్ణమూర్తి, చింత నర్సింహ, కుంభం వెంకన్న, రింగు సత్యం, రామ్మూర్తి, వెంకన్న, నిరంజన్, కిరణ్, చినసోమయ్య, కుమార్, రాంబాబు, సర్దార్, పరమేష్, జలేందర్, శంకరయ్య, శ్రీను, వీరయ్య ఉన్నారు.

మహిళా సూపర్ బజార్ చైర్మన్‌గా తోట సులోచన



సులోచన

తుంగతుర్తి : మండల కేంద్రంలోని మహిళా సూపర్ బజార్ నూతన కమిటీ ఎన్నికను సోమవారం ఎలక్షన్ అధికారి నారాయణస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎస్‌కే బడేసాబ్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నూతన చైర్మన్‌గా తోట సులోచన, ఉపాధ్యక్షురాలిగా జటంగి నాగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ తోట జయమ్మ మాట్లాడారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంకినేని స్వరూపరవీందర్‌రావు, తాటి విజయమ్మ, ఓరుగంటి సుశీల, సిబ్బంది పాల్గొన్నారు.

సాయిబాబాను స్ఫూర్తిగా తీసుకోవాలి

కోదాడ : తన జీవిత కాలం మొత్తం ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన దివంగత ఆచార్యుడు సాయిబాబాను స్ఫూర్తిగా తీసుకోవాలని జన చైతన్య వేదిక కన్వీనర్ రామపూడి చిన్ని కోరారు. సోమవారం కోదాడలోని ఎంఎస్ కళాశాలలో జనచైతన్య వేదిక, పూర్వ పీడీఎస్‌యూ విద్యార్థుల ఆధ్వర్యంలో సాయిబాబా సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా చిత్ర పటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనారోగ్య సమస్యలు ఎదురైనా, 10 సంవత్సరాలు జైల్లో వేసినా సాయిబాబా తన పోరాటాన్ని ఆపలేదని, అటువంటి మానవతవాది మరణం సమాజానికి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో పందిరి నాగిరెడ్డి, బంగారు నాగమణి, విజయ్‌కుమార్, ఆర్.రామనర్సయ్య, బడుగుల సైదులు, ఉదయగిరి, రాయపూడి వెంకటనారాయణ, నారపరాజు హరికిషన్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

డీఏ విడుదల చేయాలి

చిలుకూరు : ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన నాలుగు డీఏలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని సెకండరీ గ్రేడ్ టీచర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం చిలుకూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా ప్రతి ఉద్యోగికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి డీఏ ఇవ్వడం జరుగుతుందని, కానీ గత రెండేళ్లుగా డీఏలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సబ్సిడీ రుణంతో ఆర్థిక స్వావలంబన

- ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళా సంఘాలకు చేయూత
- పెన్‌పహాడ్ మండలానికి 286 యూనిట్లను గుర్తించిన అధికారులు

పెన్‌పహాడ్ : స్వశక్తి సంఘాల మహిళలు వ్యాపారంలో రాణించి ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టింది. ఔత్సాహిక మహిళలను గుర్తించి బ్యాంకు రుణాలను అందజేస్తోంది. వారితో వ్యాపారాలు చేయించేలా అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇప్పటికే స్వశక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీతో స్త్రీనిధి రుణాలను అందిస్తుండగా మహిళా శక్తి పేరుతో మరింత ఆర్థికసాయం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

సబ్సిడీ రుణాలు..

ఇందిరా మహిళా శక్తి పథకం కింద మండల సమాఖ్య సంఘం సభ్యులకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలను అందిస్తుంది. దీంతో గ్రామాల్లో మహిళలు వ్యాపారాలు నిర్వహించవచ్చు. ముఖ్యంగా పిండి గిర్నీలు, దాల్‌మిల్, కుట్టు మిషన్లు, స్టీల్ సామన్ల వ్యాపారం, హోటల్స్, జనరల్ స్టోర్స్, బ్యూటీపార్లర్‌లు, బట్టల దుకాణాలు వంటివి ఏర్పాటు చేసుకోవడానికి వీలుంటుంది. ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలు మహిళలు స్వయంగా వ్యాపారం చేసి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి సువర్ణ అవకాశమని చెప్పొచ్చు.



పెన్‌పహాడ్‌లోని ఎంబ్రాయిడరీ కుట్టు మిషన్‌ను పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ అప్పారావు(ఫైల్)

286 యూనిట్లు గుర్తింపు..

పెన్‌పహాడ్ మండలంలో ఇందిరా మహిళా శక్తి పథకానికి గాను 286 యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశారు. ఇందులో ఇప్పటికే 175 యూనిట్లు గ్రౌండింగ్ చేసినట్లు ఐకేపీ అధికారులు తెలిపారు. అలాగే కేంద్ర పథకమైన ప్రధాన మంత్రి సూక్ష్మ పరిశ్రమ (పీఎంఎఫ్ఎంఈ) కింద కూడా స్వయం సంఘాలకు రుణాలు మంజూరు చేస్తున్నారు. దీంతో మహిళలు జీవనోపాధి పొంది ఆర్థికంగా ఎదగవచ్చు. ఇప్పటి వరకు ఈ పథకం కింద 22 యూనిట్‌లు గ్రౌండింగ్ చేశారు.



లింగాలలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద నిర్వహిస్తున్న కిరాణా షాపు

ఎంబ్రాయిడింగ్ మిషన్‌తో ఉపాధి

స్వయం సహాయక సంఘంలో సభ్యురాలుగా ఉన్నాను. ఇందిరా మహిళా శక్తి పథకం కింద రూ. లక్ష 50వేలు బ్యాంకు రుణం మంజూరైంది. దీంతో ఎంబ్రాయిడింగ్ మిషన్ పెట్టుకొని ఉపాధి పొందుతున్నాను. ఈ పథకం ఆర్థికంగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుంది.

– సుహాసిని, పెన్‌పహాడ్

సద్వినియోగం చేసుకోవాలి



మహిళా సంఘాలు ఇందిరా మహిళా శక్తి, పీఎంఎఫ్ఎంఈ పథకాల ద్వారా బ్యాంకులు మంజూరు చేసే రుణాలను సద్వినియోగం చేసుకోవాలి. స్వయంగా వ్యాపారం చేసుకుంటూ ఆర్థికంగా రాణించాలి. మండల సమాఖ్య సంఘాలకు గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా అనేక రకాల జీవనోపాధి సదుపాయాలు కల్పించబడుతున్నాయి.

– అజయ్‌నాయక్, ఏపీఎం

ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నూతనకల్ : ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు తోట శ్రవణ్‌కుమార్ అన్నారు. సోమవారం తహసీల్దార్ శ్రీనివాసరావుకు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జానిపాష, సలహాదారులు రాగి బ్రహ్మచారి, మండల అధ్యక్షుడు మైదం జానయ్య, ఉపాధ్యక్షుడు నంద వెంకన్న, సహాయ కార్యదర్శి బూడిద సైదులు, సీత దిలీప్, రాగి మధు, శంకర్, ఎండీ వాజిద్, వై.సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

మద్దిరాల : మద్దిరాల మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ జిల్లా ప్రెసిడెంట్ దోసపాటి గోపాల్ మాట్లాడారు. కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారికి ఉచితంగా అధునాతనమైన పరికరాల ద్వారా ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉమ్మడి మండల అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి, కార్యదర్శి బందు క్రిష్ణయ్య, నాగం సుధీర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దోసపాటి గోపాల్

స్వచ్ఛందంగా వాటర్‌ప్లాంట్ ఏర్పాటు

అర్వపల్లి : ఉయ్యాలవాడలో సాగర్ల గోపాల్–మారమ్మల జ్ఞాపకార్థం పోలీస్ బ్రదర్స్ సౌజన్యంతో సుమారు రూ.3లక్షల వ్యయంతో స్వచ్ఛందంగా నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను సోమవారం గ్రామ మాజీ సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ బ్రదర్స్ సాగర్ల లింగయ్య, శంకర్, మాజీ ఉప సర్పంచ్ గుండె ఈశ్వర్, పిట్టల వెంకన్న, పిట్టల నర్సయ్య, బోడ సైదులు, పి.శంకర్, ఎం.వెంకన్న, అంజయ్య, దినేష్, శంకర్, వినోద్, పురుషోత్తం పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్

వర్షాలతో ఆందోళనలో రైతులు

- వర్షాలతో పత్తిరైతు చిత్తు
- భూమిలో తేమ అధికమై ఎర్రబారుతున్న చేలు
- రాలిపోతున్న పూత, కాయలు



ఫణిగిరిలో వర్షానికి తడిసి రాలిపోతున్న పత్తి

నాగారం : ఆరుగాలం కష్టించి సాగుచేసిన పత్తిపంటలు తీరా చేతికొస్తున్న సమయంలో వరుసగా వర్షాలు కురుస్తుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు పత్తి తడిసి చేనులోనే రాలిపోతుంది. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలతో పత్తి చేలు దెబ్బతింటున్నాయి. చేతికొచ్చిన పత్తి సైతం వర్షాలకు తడిసి నల్లబారుతోంది. దీంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం ఉంటుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. నాగారం మండల వ్యాప్తంగా ఈ సీజన్‌లో సుమారు 6వేల ఎకరాలలో రైతులు పత్తి పంటను సాగుచేశారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వరుసగా వర్షాలు కురవడంతో పత్తి చేనుల్లో నీళ్లు నిలిచి ఎదుగుదల లోపించింది. ఫలితంగా మొక్క ఎండిపోవడంతోపాటు, చేను ఎర్రబడుతోంది. పత్తి పూత, కాయలు రాలిపోతున్నాయి. పంటలో చీడపీడల బెడద ఎక్కువైందని రైతులు అంటున్నారు.

దిగుబడి కష్టమే..

ఈ ఏడాది ప్రభుత్వం పొడవు గింజ పత్తి క్వింటాకు రూ.7,521, మధ్యస్థ గింజ పత్తికి క్వింటాకు రూ.7,121 మద్దతు ధరలను ప్రకటించింది. కానీ వేల రూపాయలు పెట్టి సాగుచేస్తున్న పత్తి పంటలకు కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి విత్తినప్పటి నుంచి చేనులో కలుపు, పిండి, ఎరువులు, మందులు పిచికారీ చేయడం తదితర వాటికి ఒక్కో రైతు ఎకరాకు రూ.25వేల నుంచి రూ.30వేల వరకు పెట్టుబడి పెట్టారు. ఇదిలా ఉంటే కౌలు రైతులు ఎకరాకు కౌలు రూ.15వేల నుంచి రూ.20వేల చొప్పున చెల్లించి పెట్టుబడులు పెట్టారు. దీంతో వారికి ఎకరాకు రూ.45వేల వరకు ఖర్చయింది. పత్తిసాగులో సహజంగా ఎర్రనేలల్లో అయితే ఎకరాకు 8 నుంచి 10క్వింటాలు, నల్లరేగడి భూమిలో ఎకరాకు సుమారు 15 క్వింటాలు దిగుబడి వస్తుంది. కానీ వర్షాల కారణంగా ఎకరాకు 5 క్వింటాల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

చీడపీడల బెడద..

ఇప్పటికే అధిక వర్షాలతో తలలు పట్టుకుంటున్న రైతులకు చీడపీడల బెడదతో మరో ఎదురుదెబ్బ తగిలింది. వర్షాల కారణంగా పత్తి చేనుల్లో తెల్లదోమ, పచ్చదోమలు వృద్ధి చెందుతున్నాయి. ఈ పురుగులు ఆకుల అడుగుభాగంలో చేరి రసం పీల్చడం వల్ల మొక్కలలో ఎదుగుదల లోపించింది. అలాగే అధిక తేమ వల్ల పత్తిలో పూత, పిందె రాలిపోతుంది. వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పురుగు మందులు పిచికారీ చేసినా ఫలితం లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



వర్షాల కారణంగా పత్తి పంటలకు నష్టం వాటిల్లి తుంది. రైతులు పత్తి చేలల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. చేలల్లో నీరు ఎక్కువగా నిలిచి ఉంటే చిన్న కాలువలు ఏర్పాటు చేసి నీటిని తొలగించాలి. పత్తిలో రసం పీల్చే తెల్లదోమ, పచ్చదోమల నివారణకు రైతులు వ్యవసాయశాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలి.

– కృష్ణకాంత్, మండల వ్యవసాయశాఖ అధికారి, నాగారం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అర్వపల్లి : కాసర్లపహాడ్‌లో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



ఆత్మకూర్(ఎస్) : ఏపూరులో..

అర్వపల్లి : అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 2012–13 విద్యాసంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు సోమవారం స్థానిక లక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 11ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. రోజంతా ఆనందంగా గడిపారు. తమకు విద్య నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పాపయ్య, భాస్కర్, మంజుల, కొమిరెల్లి, అబ్బయ్య, యాదగిరి, శ్రీధర్, అంజలి, సుమతి, రమణకుమారి, కవిత, సునీత, కవిత, సంతోష, సరిత పాల్గొన్నారు.

కాసర్లపహాడ్ జెడ్పీహెచ్ఎస్‌లో..

మండల పరిధిలోని కాసర్లపహాడ్ జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం ఆ పాఠశాల 2013–2014 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. పదేళ్ల తర్వాత అంతా ఒకేచోట కలుసుకొని అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. రోజంతా ఉల్లాసంగా సరదాగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉయ్యాల రాము, వేముల విక్రం, గణేష్, బి. శ్రీశైలం, ఎస్‌కె. రఫీ, డి. ప్రవీణ్, వై. నరేష్, ఎం. అశోక్, జి. కృష్ణ, సీహెచ్. రఘువరణ్, మహేష్, నవీన్, శ్రావణ్, సంధ్య, ఉమ, అనూష, గీత, భవాని, కవిత, ఉమ, రేణుక, అనిత, శైలజ, స్వప్న, రేణుక, లావణ్య పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని ఏపూరు ఉన్నత పాఠశాలలో 2008–09 సంవత్సరం 10వ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు, పాత సూర్యాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005–06 సంవత్సరం 10వ తరగతికి చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుప్పాల మల్లయ్య, పజ్జూరి భిక్షం, నారాయణ రావు, సుదర్శన్, చంద్రశేఖర్, కిరణ్, విద్యార్థులు ఎరుకల మహేష్, నవీన్, మురళి, వీరభద్రి, జనార్దన్, మహేష్, లింగస్వామి, యాదగిరి, శ్రీను, నరసింహ, రషీద, ప్రశాంతి, మంజుల, మౌనిక, సరిత, జ్యోతి, వెంకటరమణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.



ఆత్మకూర్(ఎస్) : పాత సూర్యాపేట పాఠశాలలో పూర్వ విద్యార్థులు



అర్వపల్లిలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

దుర్గామాత వద్ద ఎమ్మెల్యే సామేల్ పూజలు



తిరుమలగిరిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్, తదితరులు

తిరుమలగిరి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలో నెలకొల్పిన దుర్గామాత విగ్రహానికి సోమవారం శోభాయాత్రను కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండపం వద్ద అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం విగ్రహాన్ని కోలాటాలు, డప్పు చప్పుళ్లతో భారీ ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో బోరు వేయడానికి భూమి పూజ



అర్వపల్లి దేవాలయంలో బోరు వేయడానికి భూమి పూజ చేస్తున్న రేఖ

అర్వపల్లి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో నీటి సమస్యను పరిష్కరించుటకు రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి బోరు వేయుటకు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోరు వేసి మోటారు బిగించి ట్యాంకు నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, అర్చకుడు రాంబాబు అయ్యంగార్, మాజీ ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు మేకల రాంబాబు, మామిడి చినపుల్లయ్య, శ్రీను, మామిడి శ్రీను, రవి, సతీష్, శేఖర్, సురేష్, ప్రభు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం

చిలుకూరు : ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీలో మండలంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారికి సోమవారం చిలుకూరులో సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నూతన ఉపాధ్యాయులు కొండా విజయలక్ష్మి, మంత్రిప్రగడ అనూష, దుగ్గిబోయిన శ్రీలత, గండు ఆదినారాయణ, షేక్ సైదా, మాదాసు పుష్ప, అనూష, షేక్ అజిమున్నీ బేగం, బోటు నాగలక్ష్మి, కాసాని శైలజ, బోడ వేణు, కొండా వీరలక్ష్మి, ఉత్తపల్లి నాగరాజు, రెమిడాల సైదులు, గుండు రామారావు, రామినేని రవితేజ, నెమ్మాది సతీష్‌తో పాటు పీజీలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన పూల సోమ్యను సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా, మండల కార్యదర్శులు బెజవాడ వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వర్లు, చేపూరి కొండలు, సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, పిల్లుట్ల కనకయ్య పాల్గొన్నారు.

హరిహర సేవా సమితి అధ్యక్షుడిగా మంత్రిప్రగడ శ్రీధర్

కోదాడరూరల్ : కోదాడ హరిహర సేవా సమితి నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మంత్రిప్రగడ శ్రీధర్ ఎన్నికయ్యారు. సోమవారం పట్టణంలోని సర్వబ్రాహ్మణ భవన్‌లో నిర్వహించిన ఆ సంఘం సర్వ సభ్య సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా శ్రీవారణాసి రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఎంవీఎస్ శర్మ, కోశాధికారిగా కృష్ణమాచార్యులు, కార్యవర్గ సభ్యులుగా జె.నాగేంద్రశాస్త్రి, ఎంవీఎస్ శాస్త్రి, ద్రోణా హనుమద్రామశాస్త్రి, ఎన్‌సీహెచ్ రాము, కొట్రా వివేక్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ.. హరిహర సేవా సమితి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సేవా సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. కాగా అధ్యక్ష పదవి కాలంలో శ్రీధర్ రెండు సంవత్సరాలు కొనసాగనున్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

కోదాడరూరల్ : యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కోదాడ రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని నల్లబండగూడెంలో పోలీసు కళాజాతా బృందం ఆధ్వర్యంలో డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత గంజాయి, డ్రగ్స్, గుట్కాలకు అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మోసగాళ్లు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా, ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దని సూచించారు. సైబర్ నేరాలపై 1930 ఫోన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. వాహనాలను వేగంగా నడిపి రోడ్డు ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సురేష్, శ్రీకాంత్ కళాజాతా బృందం సభ్యులు యల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ, చారి పాల్గొన్నారు.

ఒకే కుటుంబంలో ఇద్దరికి ఎంబీబీఎస్ సీట్లు

కోదాడరూరల్ : మండలంలోని కాపుగల్లులో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. గ్రామానికి చెందిన చలసాని జగన్– శ్రీలత దంపతుల మొదటి కుమార్తె ఉషశ్విని 2022లో, రెండో కుమార్తె తేజస్విని 2024లో ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలో ఇద్దరు విద్యార్థినులను డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు ఆధ్వర్యంలో సన్మానించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



తుంగతుర్తిలో బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నాగారంలో బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని తూర్పుబజార్‌కు చెందిన పాలకుర్తి వెంకటేశ్వర్‌రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు తెలియజేయడంతో రూ.10,000 ఆర్థికసాయం పంపించారు. ఆ నగదును సోమవారం బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, గోపగాని శ్రీనివాస్, గునగంటి సంతోష్, రవికుమార్, మల్లేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన మడేమ్ వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ స్నేహితులు, గీతాంజలి యూత్ అసోసియేషన్ సభ్యులు సోమవారం మృతిరాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన సద్దల తిరుపతి ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందాడు. దీంతో నాగులపాటి అన్నారం జెడ్పీహెచ్ఎస్ 1995–96 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన మృతుడి స్నేహితులు సోమవారం బాధిత కుటుంబానికి రూ. 36వేల ఆర్థికసాయం అందజేశారు. 50కేజీల బియ్యాన్ని అందించారు. పెద్ద దిక్కుని కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న తమను ఆదుకోవడం పట్ల తిరుపతి కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మృతుడి స్నేహితులు చెరుకుపల్లి వెంకన్న, మేడం వెంకన్న, యగ్గడి నాగయ్య, ఎ. నగేష్, ఉపేందర్‌రెడ్డి, బి. కృష్ణయ్య పాల్గొన్నారు.



నాగులపాటి అన్నారంలో..

సాంస్కృతిక సారథి బృందం కళాజాతా



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు

అర్వపల్లి : రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల జిల్లా టీం లీడర్ ఈర్ల సైదులు కోరారు. సోమవారం కుంచమర్తిలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నిషేధం, గంజాయి నియంత్రణ, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కళాప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెన్నెల నాగరాజు, ఎం. శంకర్, గడ్డం ఉదయ్, పి. శ్రీకాంత్, మేడిపల్లి వేణు, పి. ఉపేందర్, మంజుల, రాధ, స్రవంతి, శిరీష, గ్రామస్తులు పాల్గొన్నారు.